నమస్తే తెలంగాణ
యాదాద్రి భువనగిరి
I | హైదరాబాద్, సోమవారం 16 సెప్టెంబర్ 2024 | YADADRI BHUVANAGIRI

భువనగిరి పెద్ద చెరువులో ఆదివారం క్రేన్ ద్వారా గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది

నేడు గణేశ్ నిమజ్జనం

అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు, ఉత్సవ సమితి

- భువనగిరిలో ఐదు ప్రధాన మార్గాల్లో శోభాయాత్ర
- చెరువుల వద్ద సిద్ధంగా టెంట్లు, లైట్లు, క్రేన్లు, గజ ఈతగాళ్లు
- పోలీస్ పహరాలో శోభాయాత్ర, అడుగడుగునా సీసీ కెమెరాలు
- నేడు జిల్లాలో మద్యం దుకాణాలు బంద్

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : నవరాత్రులు పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య గంగమ్మ ఒడికి చేరుకోనున్నాడు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం గణపతి నిమజ్జనం నిర్వహించనున్నారు. ఈ మేరకు గణేశ్ ఉత్సవ సమితి, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గణేశ్ నిమజ్జన శోభాయాత్ర కొనసాగనుంది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లాలో సుమారు ఆరు వేల గణేశ్ విగ్రహాలు కొలువుదీరాయి. భువనగిరి పట్టణంలోనే 195 ప్రతిమలను ఏర్పాటు చేశారు. భువనగిరిలో శోభాయాత్ర కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. విగ్రహాలను జియో ట్యాగ్ చేసి, నంబర్లు కేటాయించారు. ఐదు రూట్లలో వినాయకుడి శోభాయాత్ర కొనసాగనుంది. పట్టణంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద స్వాగతం పలికేందుకు వేదికను ఏర్పాటు చేశారు. భువనగిరిలో భువనగిరి పెద్ద చెరువు, ఆలేరులో గోధుమ కుంటతో పాటు స్థానిక చెరువులు, భూదాన్ పోచంపల్లిలో స్థానిక చెరువుల్లో, బీబీనగర్‌లో పెద్దచెరువుతోపాటు రాఘవాపురం చెరువు, వలిగొండ మండల కేంద్రంలోని చెరువులు, యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విగ్రహాలను రాయగిరి, చాకలిగిద్ద చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జనం కోసం మున్సిపాలిటీ, మత్స్య, నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు ఆయా మండలాల్లో ఏర్పాట్లు చేశారు. చెరువుల వద్ద ఇబ్బందులు లేకుండా లైట్లు, టెంట్లు సిద్ధం చేశారు. అంబులెన్స్‌లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నారు. విగ్రహాల నిమజ్జనం కోసం భారీ క్రేన్‌లను ఏర్పాటు చేశారు. అనుకోని సంఘటనలు చోటు చేసుకోకుండా గజ ఈతగాళ్లను రెడీగా ఉంచారు.

పోలీస్ పహరాలో శోభాయాత్ర

గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో అవాంఛనీయ సంఘనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాల నిఘాలో యాత్ర కొనసాగనుంది. సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. డీసీపీ, అడిషనల్ డీసీపీ, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలతోపాటు సుమారు 250 మం ది బందోబస్తు నిర్వహించనున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు నిమజ్జనం నేపథ్యంలో సోమవారం మద్యం దుకాణాలు బంద్ చేయనున్నట్లు ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ సైదులు తెలిపారు.

భువనగిరిలోని ప్రధాన మార్గాలు ఇవే..

1. గణేశ్ విగ్రహాలు రామ్ నగర్, న్యూ రామ్ నగర్, ఇంద్ర నగర్, ఎల్‌బీ నగర్, రామ్ తడక్ రాస్తా నుంచి బయల్దేరి షియా మసీద్, ఖాజీమొహల్లా బాలికల పాఠశాల మీదుగా సమద్ రాస్తా వైపు కదులుతాయి. కుమ్మరివాడ, మసీద్, ప్రిన్స్ కార్నర్, జగదేవ్ పూర్ ఎక్స్ రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ రాస్తా నుంచి భువనగిరి ట్యాంక్ వరకు కదులుతాయి.

2. హనుమాన్ వాడ, సంజీవ్ నగర్, శ్రుతినగర్, ఆర్బీనగర్, అర్బన్ కాలనీ నుంచి ప్రారంభమై పాత బస్టాండ్, వినాయక రస్తా, కొత్త బస్టాండ్, ప్రిన్స్ కార్నర్ వైపు కదులుతాయి. ప్రిన్స్ కార్నర్‌లో మొదటి ఊరేగింపును జోడించి భువనగిరి చెరువు వైపు కదులుతాయి. జగదేవ్ పూర్ క్రాస్ రోడ్డు మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ రోడ్డుకు కదులుతాయి.

3. విగ్రహాలు టీచర్స్ కాలనీ, బహార్ పేట్, హౌసింగ్ బోర్డ్ కు చెందినవి.. ఎల్‌బీ నగర్‌లోని కొంత భాగం దాని స్థానం నుంచి ప్రారంభమై బహర్ పేట్ మసీద్, హైదరాబాద్ రోడ్డు, జలీల్ పురా మసీద్, శంకర్ విల్లాస్, సమద్ చౌరస్తా వద్ద ఎడమ వైపు తిరిగి.. కుమ్మరివాడ వైపు కదులుతాయి. ఆజాద్ రోడ్, ప్రిన్స్ కార్నర్ లెఫ్ట్ టర్న్, జగదేవ్ పూర్ క్రాస్ రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ రస్తా మీదుగా భువనగిరి చెరువు వరకు చేరుతాయి.

4. బంజారాహిల్స్, తారకరామ్ నగర్, కిసాన్ నగర్, గంజ్ ప్రాంతానికి చెందిన విగ్రహాలు.. కరెంట్ ఆఫీస్, కుడివైపు వినాయక చౌరస్తా, కొత్త బస్టాండ్, ప్రిన్స్ కార్నర్ మీదుగా ప్రధాన రహదారి వైపు కదులుతాయి.

5. తాతానగర్, ప్రగతినగర్‌కు చెందినవి.. ప్రధాన రహదారి వైపు కదులుతాయి. ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ రోడ్డు మీదుగా భువనగిరి చెరువు వద్దకు చేరుకుంటాయి.

భువనగిరి పెద్ద చెరువు వద్ద నిమజ్జనం కోసం సిద్ధంగా ఉన్న భారీ క్రేన్లు

భువనగిరి పెద్ద చెరువులో గణేశ్‌ను నిమజ్జనం చేస్తున్న భక్తుడు

ప్రజాక్షేత్రంలో జనం పక్షాన పోరాడండి

- ఆరు గ్యారెంటీలు అమలయ్యే దాకా కొట్లాడండి
- సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలతో భేటీ

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : ప్రజాక్షేత్రంలో జనం వైపు నిలబడి, సమస్యలపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరికి వచ్చిన ఆయన.. వివేర హోటల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలతో భేటీ అయ్యారు. స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారెంటీలను అమలు చేసేదాకా కొట్లాడాలన్నారు. నేతలంతా సమన్వయంతో పనిచేసి, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకొని, ఎక్కువ సమయం కేటాయిస్తానని చెప్పారు. మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు రవీందర్ రావు, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిశోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, రవీంద్ర కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, భాస్కర్ రావు, బీఆర్ఎస్ నాయకులు కర్నె ప్రభాకర్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, తుంగ బాలు, గాదె నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

స్కేటింగ్ పోటీల్లో క్రీడాకారులు

భువనగిరిలో స్కేటింగ్ పోటీలు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 15 : భువనగిరి పట్టణ పరిధిలోని ఎన్‌డీ పాఠశాల ఆవరణలో ఆదివారం రాష్ట్రస్థాయి రెండో ర్యాకింగ్ స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 750 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసినట్లు స్కేటింగ్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం కూడా పోటీలు జరుగనున్నాయని చెప్పారు.

ఇన్‌స్పైర్‌లో జాతీయ స్థాయికి మూడు ప్రాజెక్టులు

- ఈ నెల 17నుంచి 19వరకు ఢిల్లీలో ప్రదర్శన
- ప్రాజెక్టులతో ఢిల్లీ వెళ్లిన విద్యార్థులు, గైడ్ టీచర్స్

రామగిరి, సెప్టెంబర్ 15 : 2023-24 విద్యా సంవత్సరంలో ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15న ఆన్‌లైన్‌లో రాష్ట్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి 28 ఎంపికకాగా అందులో నల్లగొండ నుంచి మూడు ప్రాజెక్టులు ఉన్నా యి. ఈ నెల 17 నుంచి 19 వరకు ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగే ప్రదర్శనకు రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ (ఎస్ఈఆర్‌టీ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రాజెక్టులతో విద్యార్థులు, గైడ్ టీచర్స్ హైదరాబాద్ నుంచి రైలులో వెళ్లారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాలని డీఈఓ బి.భిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి ఆకాంక్షించారు.

ఎంపికైన ప్రాజెక్టులు ఇవే..

- స్పెషల్ బెడ్ ఫర్ నాన్ మువబుల్ పర్సన్స్ ఫర్ వాష్‌రూమ్ పర్‌పస్ - విద్యార్థి బొల్లం సందీప్, జడ్పీహెచ్ఎస్ దోరేపల్లి, కనగల్ మండలం
- ఫ్రెండ్లీ డ్రమ్ సీడ్ ఫర్ ఫార్మర్ - విద్యార్థి సింగపట్ల ఈశ్వర్‌సాయి, జడ్పీహెచ్ఎస్ కొండ్రపోల్ - దామరచర్ల మండలం
- ప్రాజెక్టు - వైపర్ ఫర్ బైక్ హెల్మెట్ వాటర్ క్లీనింగ్ - విద్యార్థి ఎస్.సోనియా, జడ్పీహెచ్ఎస్ దుగ్గెపల్లి, త్రిపురారం మండలం

మేళ్లచెర్వు శివారులో చుక్కనీరు లేని వరిపొలం

సాగర్ ఆయకట్టులో ఎండుతున్న వరి పొలాలు

- ఎడమకాల్వ గండిని వెంటనే పూడ్చి నీటిని విడుదల చేయాలంటున్న రైతులు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 15 : ఇటీవల భారీ వర్షాలకు నడిగూడెం వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు గండిపడడంతో ఈ నెల 1 నుంచి కాల్వలకు నీటి విడుదలను నిలుపుదల చేశారు. దాంతో ఆయకట్టు కింద సాగు చేసిన వరిపొలాలు నీరు లేక ఎండిపోతున్నాయి. మరో రెండు రోజులు ఇదే పరిస్థితి ఉంటే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నీరందక కొంత మంది రైతులు ఇంకా వరినాట్లు వేయలేదు. గండిని వెంటనే పూడ్చి సాగర్ నీటిని విడుదల చేసి, పంటలను కాపాడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నాలుగు గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

నందికొండ, సెప్టెంబర్ 15 : శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో సాగార్జున సాగర్ డ్యామ్ నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా ఆదివారం నీటిని దిగువకు విడుదల చేశారు. 78752 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతుండగా, ఆదే స్థాయిలో ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది. సాగర్‌కు 78,752 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అదే స్థాయిలో ఔట్‌ఫ్లోను కొనసాగిస్తున్నారు.



నాగార్జునసాగర్ డ్యామ్ 4 క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

ఉద్యమ నేత జిట్టాకు అశ్రునివాళి

- భువనగిరిలో దశ దినకర్మ, సంతాప సభ
- హాజరైన హరియాణా గవర్నర్ దత్తాత్రేయ, మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఇతర ప్రముఖులు
- పెద్దఎత్తున తరలివచ్చిన వివిధ పార్టీల నేతలు, జిట్టా అభిమానులు
- ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

జిట్టా బాలకృష్ణారెడ్డికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి, కూసుకుంట్ల

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డికి అశ్రు నివాళులు అర్పించారు. పార్టీలకతీతంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఇటీవల అనారోగ్యంతో జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆదివారం దశదిన కర్మ సందర్భంగా భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో సంతాప సభను ఏర్పాటు చేశారు. దీనికి జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, వివిధ పార్టీల నేతలు పెద్దఎత్తున తరలివచ్చారు. తొలుత జిట్టా ఫాంహౌస్‌లో కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అక్కడి నుంచి సంతాప సభ వద్దకు చేరుకుని జిట్టాకు అశ్రు నివాళి ఘటించారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ జిట్టాకు నివాళులర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. జిట్టా కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ సంతాపాన్ని ప్రకటించారు. వారితో మాట్లాడి తామున్నామనే మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జిట్టా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంతే కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా సంఘాల నేతలు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డిపై కళాకారులు పలు పాటలు పాడారు. కాగా సంతాప సభ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.

ప్రముఖుల నివాళి..

జిట్టా బాలకృష్ణారెడ్డికి మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిశోర్ కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, బూడిద భిక్షమయ్య గౌడ్, రవీంద్రకుమార్, నోముల భగత్, కంచర్ల భూపాల్ రెడ్డి, రసమయి బాలకిషన్, క్రాంతి కిరణ్, గణేశ్ గుప్త, బీఆర్ఎస్ నేతలు కర్నె ప్రభాకర్, దాసోజు శ్రవణ్, గొంగిడి మహేందర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, చెరుకు సుధాకర్, రాకేశ్ రెడ్డి, పల్లె రవి, తుంగ బాలు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

నివాళులర్పిస్తున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే కుంభం

సంతాప సభకు హాజరైన బీఆర్ఎస్ నేతలు పైళ్ల, బడుగుల, భిక్షమయ్యగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి

నివాళులర్పిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల, రసమయి, మాజీ ఎమ్మెల్సీ కర్నె తదితరులు

ప్రజల మనిషి జిట్టా : బండారు దత్తాత్రేయ

జిట్టా బాలకృష్ణారెడ్డి మరణ వార్త జీర్ణించుకోలేకపోయానని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ చెప్పారు. యువజన సంఘాలను ఏకం చేసిన ఘనత జిట్టా బాలకృష్ణారెడ్డికే దక్కుతుందన్నారు. అధికారం, పదవి లేకున్నా ప్రజల కోసం పనిచేసి, గొప్ప పేరు, గౌరవాన్ని సంపాదించుకున్న నాయకుడని కొనియాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో నిజాయితీ, అంకిత భావంతో పనిచేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించి, ప్రపంచ దేశాలకు తెలంగాణ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడని చెప్పారు. స్వార్థం లేకుండా ప్రజల కోసం పనిచేశారని, జిట్టాతో తన కు 30ఏండ్ల అనుబంధం ఉందని గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

జిట్టా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే కుంభం

భువనగిరి పట్టణంలో ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని, ఎక్కడనేది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. పేదల కోసం బాలకృష్ణారెడ్డి ఎంతో సేవ చేశారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అనునిత్యం న్యాయ పరిరక్షణకై శ్రమించే న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
M.A.మజీద్ B.A., L.L.B.,
అడ్వకేట్ & నోటరీ, సెల్: 9949447415
Ramannapet - 508 113, Dist: Yadadri-Bhuvanagiri (TS)
e-mail: mdabdulmajeed1967@gmail.com

వరల్డ్ లా డే శుభాకాంక్షలు
న్యాయం, ధర్మం కోసం కృషి చేస్తూ న్యాయ వ్యవస్థ మీద విశ్వాసం కల్పిస్తున్న న్యాయ మూర్తులకు, నా తోటి న్యాయవాదులకు న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
UDUGU SRINIVAS GOUD B.Sc., LL.B
Advocate
President: Bar Association, Choutuppal
Cell: 9848377975
H.No.3-576, Choutuppal-508252
Dist. Yadadri Bhuvanagiri, T.S

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అనునిత్యం న్యాయ పరిరక్షణకై పరితపించే న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బి.డేవిడ్, B.A., L.L.B
న్యాయవాది, రామన్నపేట
Office: Opp: Junior Civil Judge Court, Ramannapet, Yadadri- Bhongir Dist-508113, Cell: 9441010065

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA
• జన్మదిన శుభాకాంక్షలు
• పొలిటికల్
• స్వదేశాగమనం
• లీగల్ ప్రకటనలు
• క్లాసిఫైడ్స్
• ఓదెల నిరమణ
• ప్రారంభోత్సవం
• శ్రద్ధాంజలి
• సినిమా
• వివాహ మహోత్సవం
• పుష్పపూర్తి మహోత్సవం
మరియు
• అన్ని శుభకార్యాలు
నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధి అందుబాటులో ఉన్నారు సంప్రదించండి.
సెల్: 9182777625
నల్లగొండ : 9182 777 635
నకిరేకల్ : 9182 777 635
సూర్యాపేట : 9182 777 630
మిర్యాలగూడ : 9182 777 059
యాదాద్రి భువనగిరి : 9182 777 638
కోదాడ : 9182 777 630
హుజూర్‌నగర్ : 9182 777 059
హాలియా : 9182 777 059
దేవరకొండ : 9182 777 635
చౌటుప్పల్ : 9182 777 638